# శ్రీకారం

## శైలజామిత్ర

"అమ్మా... ఈసారయినా... నాకిష్టమయిన పట్టులంగా జాకెట్టు కొనియ్యవే..." అడిగింది నందు... రేషన్ బియ్యం బాగుచేస్తున్న తల్లికి పక్కనే చేరి...

"............."

"మాట్లాడవేం అమ్మా.... మొన్నటి రోజు అక్కయ్యకు కొన్నావు కదే..." అంది గడ్డం పట్టుకుని ముఖాన్ని తన వైపుకు తిప్పుకుంటూ.

"నిజమే... దానికి మావయ్య డబ్బు ఇస్తే... కుట్టించాము. లేకుంటే... మాకెక్కడివే నందూ... నీకు తెలియనట్లు మాట్లాడుతావే...

"అదే నాకు కోపం మావయ్యకు మాత్రం అక్కంటే అంత ప్రేమ ఏంటో... నేనంటే అంత కోపం... నచ్చనితనం ఏంటో?" అంది నిష్ఠూరంగా...

"అదే నాకు చిరాకు. మావయ్యకు అది కాబోయే కోడలు. వాడి కోడలికి వాడు కొనుక్కుంటున్నాడు... మధ్యలో నీకు అన్నీ తెలిసీ... అలా మాట్లాడితే ఎలాగు?"

"అయితే నాకు పెళ్ళి కుదిర్తే... ఆ సగటు మావయ్య తేవాల్సిందేగానీ... నువ్వు తేనంటావు అంతేగా..." ఖచ్చితంగా నందు.

"సరేలే... నీకది ఒక్కటే తక్కువ.... ఒక్కపక్క దాని పెళ్ళికే... డబ్బు ఎక్కడ్నించి తేవాలా అని తలమునకలవుతుంటే... నువ్వొక దానికి... అంది విరక్తి ధ్వనించే ధోరణిలో... విమల.

"అంటే... మీరు డబ్బు సంపాదించి... అక్కకు పెళ్ళి చేసేవరకు నాకు పట్టులంగా కొనిపెట్టరన్నమాట..." అంది తేల్చేస్తూ... నందు.



నందు మాటలు విన్న విమల నవ్వుతూ... "అంత మాట ఎందుకులేవే... ఈసారి సంక్రాంతికే కదా... నువ్వు అడిగేది... పక్క వీధిలో అన్నపూర్ణమ్మ... బట్టలు వాయిదాలా పద్ధతిలో అమ్ముతోందట. తను నాకు ఎంతో కాలం నుండి తెలుసు... కనుక నాకిమ్మంటే కష్టకుండా ఉంటుందా.... చూద్దాం... ఇంకా నెల్లాళ్ళు ఉంది కదా..." అంది... బియ్యాన్ని... సంచీలోకి ఎత్తుతూ...

"అదేంటి... అమ్మా... అలా అంటావు... ఆ విషయం ఆంటీని అడిగి తొందరగా తేల్చు... లేకుంటే కుట్టడం పని ఆలస్యం అయిపోతుంది..." అంది నందు తల్లి భుజంపై తల వాలుస్తూ...

"సరేలే... లే... నాన్న వచ్చే వేళయింది. కాస్త బియ్యం స్టవ్వు మీద పడేయాలి..." అంటూ... నందుని విడిపించుకొని లోనికి వెళ్ళింది... ఉసూరుమంటూ... విమల.

✳ ✳ ✳

విమల... రాజారావుకు పెళ్ళయి ఇరవై ఏళ్ళు కావొస్తోంది... పెద్దకూతురుకు పదహారేళ్ళు... రెండో కూతురికి పద్నాలుగేళ్ళు. చిన్న సంపాదన... అదీ బడిపంతులుగా పల్లెటూళ్ళో... పనిచేస్తూ...

ఏమాత్రం ప్రమోషన్... ఎమోషనన్ లాంటివి లేవు. అలాగని సరిపడా జీతమా లేదు. చిన్న ఇల్లు... ఒక విధంగా పరిమితమైన కుటుంబమే... పెద్దది బిందు... ఏడోతరగతి చదివి చదువు అబ్బక ఆపేసి... నా సంగతి ఏం ఆలోచించారనే ప్రశ్నలా... ఇంటిలో ఉంది. ఇక...

రెండోది నంద... ఎనిమిదవ తరగతి చదువుతోంది. ఇద్దరూ ఆడపిల్లలు కావటంతో రాజారావు దంపతులకు కాస్త ఇబ్బందిగానే ఉంది. తనకు ఉన్నదాంట్లోనే బ్రతకాలనే ఆశ ఉన్న భర్త ఉండటంతో... సంపాదన తెలియని విమలకు ఏ వస్తువూ కొనాలనే ఆశ, తానేదో పొందాలనే ఆశ లేదు... కానీ... పిల్లలు తనలా చాలీ చాలని జీవితాన్ని భరించకూడదనే ఆశ మాత్రం... మెండుగా ఉంది. అందుకే... ఎవరు ఏమి అడిగినా కసురుకోదు... వీలయినంతలో తీర్చాలనే చూస్తుంది. ఈమధ్యనే ఎలాగోలా విమల తన అన్నయ్యను కాళ్ళు పట్టుకొని తన కొడుక్కి బిందుని ఖాయం చేసుకుంది.

అతను తక్కువ తిన్నాడా అంటే... సుమారు పాతికవేల రూపాయల కట్నం... పెళ్ళి... ఆడబడుచు లాంచనాలతోపాటు దాదాపు యాభైవేలకు పైనే లెక్క తేలుతోంది. ఆ విషయం కనీసం రాజారావు... ఏరోజూ ఆలోచించడు. అదే బాధ విమలను బాధిస్తుంటుంది... అలాగని పైకి అనలేదు... పొద్దున్నింటి రాత్రి దాకా ఇంటిపనీ, వంటపనీ అంతా మీదేసుకుని అలసిపోయి ఏరాత్రో పన్నెండు గంటలకు పడుకునేందుకు వచ్చినప్పుడు... విమలా... "ఇంతపనీ... నువ్వొక్కదానివే చేసుకోవాలా?" అంటూ రాజారావు ప్రేమతో పలకరించినా... సమాధానం కరువుగా చెప్పలేదు. ఎందుకంటే అంతకంటే గుండెమంట రగిల్చే... ఆడపిల్లల జీవితాల్ని మించిన... ఆలోచన లేదు విమలకు... ఒకవేళ చెప్పినా... అంతా 'ఆపై వాడి దయ' మన చేతుల్లో ఏముంది? అంటూ తేల్చేస్తాడు.

ఒక్కసారి విమలకు అదీ నిజమేననిపిస్తుంది. జన్మనిచ్చిన ఆ భగవంతుడు తనకామాత్రం సహాయం చెయ్యలేడా అనిపిస్తుంది. జాలి, దయ, కరుణ... ఈ మూడింటి ప్రతిరూపమే... ఈ విమల... అనే మాట... చిన్నప్పటి నుండి... ఇప్పటిదాకా కంటిన్యూ అవుతూనే ఉంది.

ఉదయాన్నే... అన్నయ్య పరాంకుశం చెప్పాపెట్టకుండా రానే వచ్చాడు.

ఆశ్చర్యపోతూ విమల...

"అన్నయ్యా... నువ్వా... ఇదేంట్రా... ముందుగా చెప్పి ఉంటే బావగారు స్టేషన్‌కి

## పాయసం పద్యాలు

### 'ఆక్వా జూదం'

గుంటలాయెవరి చేలన్నీ ప్రతిగా
'ఆక్వా'పై ఆశలాయె అతిగా
'కనకవర్షం' కలలేరాగల శృతిగా
తెలియని నిర్ణయం ముందుంది 'కసిగా'!
కడుపుమాత్రం కొట్టవుపూర్వం
రాజనాల పంటలు
శ్రమ జీవికి లేవానాడు ఆకలి మంటలు
ఇప్పుడిక 'మాయాజూదం' పిల్లికి గంటలు
ఎక్కితే ఉట్టికి; పడతినేలపాలు 'వంటలు'!

### సమపాళ్ళే రుచి

ఏవైనా సమపాళ్ళలో ఉంటేనే రుచి
ఎక్కువైతే అతివృష్టి, లేదంటే అరుచి
షడ్రసాలైనా సరిపోతే విందు పసందు
లేదంటే వంటలు తినలేం 'డిన్నర్లందు'

**- పాయసం సుబ్రహ్మణ్య మహర్షి**

వచ్చేవారు కదరా..." అంటూ పలకరించింది.

"దాందేముంది చెల్లమ్మా... నాకేం ఈ ఊరు కొత్తకాదుగా... ఇంతకీ పిల్లలేరీ" అంటూ అడిగాడు.

"విషయం తెలియని పిల్లలు ఇంకా నిద్రపోతుంటే... ఇదిగో మీ మావయ్య వచ్చాడు. లేవండీ... అంటూ వారిపై ఉన్న దుప్పటిని లాగేసి... తొందరపెట్టింది... ఎక్కడ ఇంత పొద్దెక్కినా ఇంకా లేవలేదని అనుకుంటాడేమోనని భయంతో... పైకి మాత్రం... "ఇదిగో... లేచి గంటపైనే అయింది. స్నానాలకు తయారవుతున్నారులా ఉంది..." అంది సర్ది చెబుతూ...

"ఆహా... పర్వాలేదు... నీ పనుల్లో కూడా సాయం చేస్తున్నారన్నమాట... సంతోషం..." అనగానే... ఎక్కడలేని ఆనందం వచ్చింది విమలకు.

"రా! అన్నయ్యా... ఎప్పుడనగా బయలుదేరావో ఏమో... స్నానం చెయ్యి... ఈలోగా టిఫెన్ ఏదయినా రెడీ చేసి ఉంచుతాను"... అంటూ లోపలికి తీస్కెళ్ళింది... విమల.

✳ ✳ ✳

విమలా... నీతో ఓమాట చెప్పాలే..." అన్నాడు తాంబూలం కడుపునిండా వేసికుంటూ... పరాంకుశం.

"ఏ విషయం అన్నయ్యా...."

"అదేనే మీ వదిన విషయం"

"వదిన విషయమా?"... ఏమయిందిరా... చెప్పు..." కాస్త కంగారుగా...

"నీకు తెలియనిదేముంది విమలా... తన విషయం... తాను పట్టిన కుందేలుకు మూడేకాళ్ళు అనే రకం... ఈ మధ్య మహిళా మండలి అంటూ వెడుతోందిగా... అందులో ఉష అనే స్నేహితురాలుకు బోల్డు ఆస్తి... డబ్బు... ఉందట... దాంతో నీకు ఇచ్చిన మాట - అంటే చందుని నీ ఇంటి అల్లుడ్ని చేస్తాననే మాట... వెనక్కు తీసుకోక తప్పటం లేదు..." అనే మాటకు... విమలకు గడ్డ కట్టుకుపోయే చలికాలంలో ముచ్చెమటలు పోసాయి.

"అయినా... బిందు... ఎంతో ఆశపెట్టుకుందిరా..."

"ఏం చేద్దాం... నాకూ బిందులాంటి చక్కటి పిల్ల నా ఇంటి కోడలవుతుందనే ఆశ చాలా కాలం సంతోషింపచేసింది... కానీ... మధ్యలో ఇలా అవుతుందనేది నాకే ఇప్పటిదాకా తెలియదు..." అంటూ చావు వార్త చల్లగా చెప్పాడు... పరాంకుశం.

"అయితే చందు ఇందుకు ఒప్పుకున్నాడా అన్నయ్యా..." ఆఖరి అస్త్రం ప్రయోగించింది...

"వాడిదేముంది? అమ్మ మాట జవదాటనివాడు... మా ఇష్టమే వాడిష్టం..."

"ఒక్కసారిగా ఈమాట నువ్వంటే నేనెలా తట్టుకోవాలి అన్నయ్యా... లేకుంటే నేనొకసారి వచ్చి... వదిన్ని బతిమలాడితే..."

"లాభం లేదమ్మా... అన్నీ ప్రయత్నాలు చేసే... నీ దగ్గరికి వచ్చాను... అంటూ... ఇంకోమాట వినే ఓపిక లేనట్లు... బయలుదేరాడు. "ఇంకొక్కసారి ఆలోచించమని వదినకి నా మాటగా చెప్పరా..." అంది కన్నీళ్ళు ఒత్తుకుంటూ విమల... అది వీలుపడదని గ్రహించినా...

✳ ✳ ✳

తెల్లవారితే సంక్రాంతి... బిందు, నంద... ఇద్దరూ... నవ్వుతూ... వాకిలి అంతా ముగ్గుల్తో ముంచుతున్నారు. వారికేం తెలియదు... వారికి అమ్మా, నాన్నా, ఉన్నారనే... ధైర్యం ఉంది... తమ జీవితాలకు అర్థం కల్పిస్తారనే... ఆశ ఉంది... కానీ విమలకు మాత్రం ఏమీ దిక్కుతోచటం లేదు.... ఛ... ఇలా జరిగిందేంటి? తనేం పాపం చేసిందని దేవుడు ఇలాంటి శిక్ష వేసాడు? ఒకవేళ తను పాపం చేస్తే శిక్ష తనకు వెయ్యాలే తప్ప... ఏ పాపం

## హైకూలు
(స్త్రీపర్వం)

ఎదవాకిలి తలుపు తీసి
ఎదురుచూపులారబోసే
చంద్రకాంత దీప సిత
తలపోతల
తమకంలో
విరహానికి వేపధువు
నెలతకు
చుక్కల కానుకలిస్తూ
నెల
మూడుముళ్ళ బంధంతో
ఏడడుగులు నడిచేవి
పాదాలా-పద్మాలా
అప్పగింత పాట
కంటి అలల మీద
తేలుతున్న బాట
సిగ్గు బరువు
సాగింది
వాలురెప్ప పడవలో

\- సాంధ్యశ్రీ

ఎరుగని... పసిపిల్లలకు ఎందుకు వెయ్యాలి? ఛ... తనెందుకు బతకాలి? తనను నమ్ముకొని జన్మించిన బిడ్డల్ని ఎందుకు బితికించాలి? ఒక పక్క ఏమీ పట్టించుకొని భర్త... ఏమీ తెలియని పిల్లలు... వేరే మార్గం లేక... ఒక నిర్ణయానికొచ్చింది విమల.

* * *

ఎప్పుడూలేంది... విమలకు అయిదింటికల్లా మెలకువ వచ్చింది... అయోమయంగా... ఎటూ దిక్కుతోచక అటూ ఇటూ కలియజూసింది... ఇదేంటి? ఇలా జరిగింది? తాను అనుకున్నది ఒకటైతే... జరిగింది... మరొకటి... అయితే... కలా... నిజమా?... అసలు తాను బతికే ఉందా లేదా? అనుకునేంతలో...

"అమ్మా... ఇదిగో కాఫీ తాగు..." అంటూ అందించింది బిందు.

"కాఫీ... కాఫీమా... బిందూ... నువ్వు... కలిపావా? అసలు... మనమందరం... ఇలా ఎలా ఉన్నాము?" అనే తల్లి కంగారుని... అర్థం చేసుకుంటూ... బిందు... తల్లిని... ఉద్దేశించి... "అమ్మా... నువ్వెందుకు ఇలా కంగారుపడుతున్నావో నాకు అర్థం అయ్యింది. కానీ... మేము ఎలా బతికి బయటపడ్డామో మాత్రం నీకు అర్థం కావటం లేదు... కదూ. నే చెప్తాను..." అంటూ... బిందు...

"రాత్రి నువ్వు ఎంతగా మధనపడ్డావో మాకు తెలుసు... ఉదయం మావయ్య వచ్చినప్పటి నుండి మీ సంభాషణ వింటూనే ఉన్నాం... నీ బాధను అంచనా వేస్తూనే ఉన్నాం... నువ్విలాంటిదేదో చేస్తావనే అనుమానంతోనే... ఎలకలకని పెట్టిన మందు ఒక్కటే మన ఆస్తి అని తెలిసిన మేము... దాన్ని తప్పించి... చక్కెరపొడి చేసి అక్కడుంచాం... నీకు తెలియకుండానే దాన్ని అన్నంలో కలిపి మా అందరికీ పెట్టావు..." అనగానే... విమల ఇన్నాళ్ళూ దాచుకున్న దుఃఖాన్ని ఒక్కసారిగా బయటపెట్టింది. "నన్ను క్షమించడమ్మా..." నేను మీ పట్ల న్యాయం చెయ్యలేకపోయానే అనే బాధ తప్ప... నాకే ఆలోచనా రాలేదు" అంది డగ్గుత్తికతో...

"ఎంత పిచ్చి ఆలోచన చేసావమ్మా... జీవితం అంటే నీ దృష్టిలో అయిన వారితో... పెళ్ళి... చెప్పు... ఈరోజుల్లో 'పెళ్ళి' అనే పదానికి... అర్థాలే మారిపోయాయి... ప్రస్తుతం వ్యాపారంలా మారిపోయింది. జీవితానికి... తిండి, బట్ట అనేవి అత్యవసరాలు... పెళ్ళి మాత్రం అత్యవసరం కాదు... ఈరోజు మావయ్య... తన కోడలిగా తాను అంగీకరించనంత మాత్రాన మనం చనిపోతే ఎవరికి నష్టం? చెప్పు... జీవితాన్ని సగంలో ఆపేసి శిక్ష వేసుకోవటం కంటే పెద్ద పాపం మరొకటి లేదు. మనిషిగా ఒక ఆడవారిగా మనం సాధించాల్సింది... పెళ్ళి... పిల్లలు... అనే రోజులు ఇప్పుడు పోయాయి.

ఇక మాకు చదువుల విషయంలో ఈ రోజుల్లో కష్టమే... అంత మాత్రాన బతుకుకోల్పోయి తీరాలనే రూలు ఎక్కడా లేదు... నేనా రేపట్నుంచి... నాకు చేతనయినంత పని చేస్తాను... కొన్నాళ్ళు చెల్లిని చదివిద్దాం... తర్వాత తనకు తోచిన పని అదీ చేసుకొని తన కాళ్ళపై తాను నిలబడేలా చేసుకుంటుంది. ఆ తర్వాత పెళ్ళనే గీతను నుదిటిపై ఉంటే చెరిపేటంత ధైర్యం ఆ భగవంతుడికి కూడా లేదు... అందుకోసం... రేపటి సూర్యోదయానికి చేతులు అడ్డుపెడితే... అది మూర్ఖత్వమే అవుతుంది..." అంటూ తల్లికి ఇరువైపులా పిల్లలు చేరారు... అంతా గ్రహించిన... రాజారావు... "విమలా... పిల్లల జీవితాలు... మన చేతుల్లో లేవు... అంతా దైవాధీనం..." అనే మామూలు డైలాగుకు అందరూ నవ్వేసారు... విమలతో సహా...

* * *

ఇంతటి ఆనందాన్ని వదులుకొని... ఎక్కడికో పోదామనే... తన మూర్ఖత్వానికి తనలో తనే తిట్టుకుంటూ... పసిపిల్లలుగా భావించే పిల్లలు ఎంతగా ఎదిగిపోయారో అనే అంచనాలేస్తూ... సంతోషంగా... ఇదివరకటిలా ఏవిధమయిన సంకోచం లేకుండా... సంక్రాంతి జరపడానికి... కొత్త జీవితాన్ని... మొదలుపెట్టడానికి... శ్రీకారం చుట్టింది... హృదయంలో... పిల్లలిద్దర్నీ ఆసరాగా తీసుకుంటూ.


త్వరలో ప్రారంభం!

కొత్త సీరియల్

**సార్వభౌమ**

రచన

**కలంధర్**

బ్రహ్మాండమైన అగ్నిగోళం!
ఆ అర్ధరాత్రి సూర్యుడు ప్రచండ తేజంతో
తిరిగి ప్రత్యక్షమయ్యాడా అనే భ్రాంతి కలిగింది
చూస్తుండగానే ఆ వెలుతురు ఎర్రగా భయంకరంగా
సముద్రం మీద వ్యాపించింది. ఆ వేడికి
వాళ్ళ శరీరాలన్నీ ముచ్చెమటల్లో తడిసిపోయాయి.
భయంతో గజగజ వణికిపోయారు వాళ్లు..........
ఏమిటది? ఎందుకిలా జరిగింది? అసలేమయింది?
సమాధానాలకి వారం వారం మహోత్కంఠభరితంగా
సాగే సరికొత్త సీరియల్ చదవండి

**సార్వభౌమ**